POSTAL REG.NO: VSP-196/2013-2015
RNI - APTEL/2013/48347

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

Email : rcf2011mnm@gmail.com
ఆధ్యాత్మిక మాస పత్రిక
Beside Latha Hospital, C/o Heaven Way Bible House, Old Gajuwaka ,Visakhapatnam-26, A.P. Cell:9396235152

REAL CHRISTIAN FAMILY

Monthly News Paper

మరొక అవకాశం
రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి
ప్రకటనదారులకు మరొక అవకాశం.
గత సంవత్సరం క్యాలెండర్ లో
మీ యాడ్స్ ఇచ్చి ప్రోత్సహించినందుకు
మీకు మా వందనములు.
అలాగే 2015 RCF క్యాలెండర్
చేయనైయున్నాము. కావున మీ యాడ్స్
అందించి సహకరించగలరు.
:: ఇతర వివరములకు ::
Cell : 9396235152, 9542786220

Published from
VISAKHAPATNAM
సంపుటి : 2 సంచిక : 10 ఎడిటర్ : ఎస్. నాగేశ్వరరావు(జీవన్) 2014 నవంబర్ పేజీలు : 8 ₹ : 10/-

నీరు కారుతున్న నాయకత్వం

యేసుక్రీస్తు వివాహితుడు అనే గుండెలను పిండేసే దుర్వార్త క్రైస్తవులందరి హృదయాలను గాయపరిచింది. ఓ ప్రియ సేవకులారా మన దేశములో All India Christians Council, Pastor's & Leaders Fellowships అని కొన్ని వందల గ్రూపులుగా, వేలమంది సేవకులు నాయకులుగా ఉన్న మీకు ఈ దుర్వార్త వినబడలేదా? ఈనాడు, దిహిందూ, టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలు ఇంత ఘోరముగా ప్రచారం చేస్తే, ఏమి చేస్తున్నాయి మీ ఫెలోషిప్‌లు, లీడర్‌షిప్‌లు మీ హోదాలు?. పేరు కొరకు, పదవి కొరకు మాత్రమే అంకితమా నీ క్రైస్తవ్యము, సేవకత్వము, నాయకత్వము?. నీలో చలనము, రోషము, పౌరుషము లేదా?. స్తెఫను, పౌలు, ఏలియాలు అసాధ్యమను కున్న కరుడు కట్టిన పరిస్థితులు ఎండగట్టి, అవసరమైతే ప్రాణాలను పణముగా పెట్టిన మన హతసాక్షులుగా మారిన సేవకులు, నాయకులు జ్ఞాపకమునకు రాలేదా? టి.వి.లలో, సభలలో మాట్లాడుటయే గొప్ప అనుకుంటే కాదు కదా! నీవు ఏ యేసును గూర్చి ప్రకటిస్తున్నావో ఆ యేసుని తప్పుగా వర్ణిస్తుంటే నీ సమాధానము ఏమిటి? కదులు సేవకుడా, నాయకుడా ఇలాంటప్పుడు కూడా కదలక పోతే నీ నాయకత్వానికి అర్థము లేదు. అర్ధరహితమైన నాయకత్వము అన్యాయాన్ని చూస్తూ ఊరుకుంటుంది. అర్థవంతమైన నాయకత్వము న్యాయం కొరకు పోరాడి, న్యాయాన్ని నిరూపిస్తుంది.

కాబట్టి కోపంతో కాక వాక్యంతో పోరాడి మన క్రీస్తే నిజమైన దేవుడని, మచ్చలేని వాడని నిరూపించుటకు లెమ్ము, తేజరిల్లుము. యుద్ధము యెహోవాదే! కాని దానిని నీతో చేయించి నిన్ను గెలిపించావి అన్నదే ఆయన ఆశ.


గురువారం నవంబరు 13, 2014
ఏసుక్రీస్తు వివాహితుడు!
సరికొత్త పుస్తకం వెల్లడి



The humble servant of God, **Dr. Joshua Daniel**, who for the past 70 years fearlessly and tirelessly preached the Word of God around the world making ordinary men into disciples of Jesus Christ, the president of the Laymen's Evangelical Fellowship International, and the author of many spiritual books, was peacefully called to his Eternal Home on the 18th of October, 2014.

ఇలాంటి దైవజనులను చూచుట తరచుగా అరుదైపోతుంది. మహోన్నతమైన సేవను జరిగించి భూమిపై తండ్రి చిత్తాన్ని పూర్తిగా నెరవేర్చి మంచిపోరాటము పోరాడి, లక్షలాది మందిని రక్షణలో నడిపించి, వేలాది మందిని సేవలో పురిగొల్పి, చిరస్థాయిగా నిలిచిపోయే వందలాది సంఘాలను స్థాపించి దేవునికిష్టునిగాను, అనేకులకు ఆశీర్వాదాలను పంచిన పరిపూర్ణ సేవకునిగా చెరగని సాక్ష్యమును, మంచిపేరును సంపాదించుకున్న ప్రముఖ దైవ సేవకులలో ఈయన ఒకరు.

సేవలో

విశాఖపట్నం, న్యూస్‌లింక్ :- నశించిపోతున్న ప్రజానికాన్ని క్రీస్తు వెలుగులోనికి నడిపించుటకు పిలువబడిన, ఏర్పరచబడిన సేవకులు, సేవకురాండ్రైన మీకు వందనములతో వ్రాయునది ఏమనగా!

ప్రియ సేవకులారా! సేవకురాండ్ర లారా! ఎలా ఉన్నారు ? మీ సేవా పరిచర్య ఎలా ఉంది ? ఎంత వరకు అభివృద్ధి బాటలో వృద్ధి చెందుతుంది. దేవుని మహా కృపనుబట్టి అంతాబాగానే ఉంది అనేది మీ సమాధానమైతే అదెంతో సంతోషనీయమే.

అయితే సేవలో కష్టాలు, కన్నీళ్ళు, బాధలు, భయాలు, ఇంకా చెప్పుకోలేని ఎన్నో రకాల సమస్యలతో పోరాడుతూ, జయిస్తూ ముందుకు సాగిపోతున్న **సేవకా నీతో ఒక్కమాట !** ...

నేటి దినములు చెడ్డవని, బహు భయంకరమైన దినములలోనికి ప్రవేశించామని వేరే చెప్పనవసరము లేదు. ఎందుకంటే ఎటు చూసినా గందరగోళ పరిస్థితులు. మరో ప్రక్క తుఫానులు. ముఖ్యముగా వ్యతిరేఖముగా వ్యవహరిస్తున్న నేటి కొన్ని పరిస్థితులు. ఇవన్నీ ఎలా బుజువంటే.

మిగతా 8వ పేజిలో...

జన్మదిన
శుభాకాంక్షలు
జోయసన్
జోయసి
నానమ్మ - తాతయ్య, అమ్మ - నాన్న, అత్తలు - మావయ్యలు, బాబాయ్‌లు మరియు సంఘ సభ్యులు.

ఈ నెల పుట్టినరోజు, పెండ్లిరోజు
జరుపుకుంటున్న వారికి
ఈ నెల వాగ్దానం

"... దేవుని నెరుగువారు
బలముకలిగి
గొప్ప కార్యములు
చేసెదరు."
- దానియేలు 11:32.

1) ఆశక్తిగా సువార్తను వినుచున్న అన్యజనాంగము
2) సువార్తనందిస్తున్న యువకుడు
3) బైబిల్‌ను బహుకరించి దానిని ఎలా చదవాలో వివరిస్తూ...
4) రోగిని పరామర్శించి ప్రార్థిస్తూ...

సువార్త లో నూతన ఆత్మల పంట - వెంకటాపురంలో

ఎస్.రాయవరం, న్యూస్‌లింక్ :- ఎస్.రాయవరం మండలము లో అలాగే వెంకటాపురం, లింగరాజుపాలెం లలో క్రీస్తు సువార్త ఘనముగా ప్రకటించబడింది. ముఖ్యముగా వెంకటాపురంలో దేవుని సంఘాన్ని నడిపిస్తున్న దైవజనురాలు భవాని పిలుపు మేరకు సహోదరుడు నాగేంద్ర ఆశక్తినిబట్టి ఆ ప్రాంతాలకు సువార్తకు వెళ్ళి ప్రకటించడం జరిగింది. ప్రత్యేకముగా వెంకటాపురంలో పాస్టర్.జీవన్ గారు ఆత్మ ప్రేరేపణ గలవారై అక్కడున్న ప్రజలకు వ్యక్తిగత సువార్తనందించి, వారికి కౌన్సిలింగ్ అందించి,

మిగతా 6వ పేజిలో...

లోపలి పేజీల్లో...

మనము బైబిలును ఎందుకు ధ్యానించాలి? - 4లో
ఉద్యోగము చేస్తే చచ్చిపోతావ్! 5 లో...
బైబిలులో 'సంఖ్య'కున్న ప్రత్యేకత.... 6లో

వచ్చే సంచికలో...

రియల్ క్రిస్మస్ రియల్‌గా...

హుదూద్ మన బంధువు

ఎందుకో తెలుసా ?

విశాఖ న్యూస్‌లింక్ :- మునుపెన్నడు ఊహించని రీతిగా, హుదూద్ తుఫాను నాశనపు అంచుల్లోకి కుదిపేసిన సంగతి మనకందరికి తెలిసిందే.

అయితే హుదూద్ రాకముందు టి.వి. మరియు న్యూస్ పేపర్‌లలో రానైయున్న భయంకర పరిస్థితిని ముందే ఊహించిన వాతావరణ శాఖా వారు బలముగా హెచ్చరించారు. కాని దానిని ప్రజలు, వాళ్ళు అలాగే అంటారులే అని ధీమా వ్యక్తం చేసారు.

ఒక్క ప్రక్క హెచ్చరికలు జరుగుతూనే ఉన్నాయి. మరో ప్రక్క వాతావరణములో మార్పు చోటు చేసుకున్నాయి. అయినా ప్రజలు అదేమి కాదులే అని ఎవరివనుల్లో వారు నిమగ్నులయ్యారు. 11 అక్టోబర్ న రాత్రంతా భీకరమైన గాలులతో పాటు వర్షం పడడం ప్రారంభించింది. అయినా ఎప్పుడూ జరుగుతున్నట్లే జరుగుతుందని వదిలేశారు ప్రజలు. కాని క్రమేణా ఆ భీకరమైన గాలులు పెరిగి బలమైన వృక్షాలు సైతం నేలకొరిగిపోవడం, రేకులు, పెంకుల ఇల్లులు లాంటివి ఎక్కడికక్కడే ఎగిరిపోవడం ప్రజలు కళ్లారా చూస్తుండగా ఆ ఉద్రిక్తత చెలరేగిపోయింది. అప్పుడు కాని ప్రజలు నమ్మ బలకలేకపోయారు. ఆ రోజు 12 గం॥ లకు తీరము దాటుతుంది అనే న్యూస్ పేపర్ వార్త ప్రకారం కాస్త ఎడతెరుపును అందించింది. ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకొని ఎగిరిపోయిన సామగ్రిని సమకూర్చుకోవడం మొదలుపెట్టి ఇక అయిపోయింది కదా, ఎడతెరుపిచ్చింది అని భావించి రేకులు ఎగిరిపోయిన

మిగతా 3వ పేజిలో...

హెవెన్ వే బైబిల్ హౌస్
క్రైస్తవులకు అవసరమైన అన్ని రకాల
వస్తువులు లభించును
మా ప్రత్యేకతలు :
- న్యూఇయర్ క్యాలెండర్స్
- పాకెట్ క్యాలెండర్స్
- ప్రామిస్ కార్డ్స్
- న్యూఇయర్ మెటీరియల్.
అన్నిరకాల
బైబిల్స్,
సాహిత్యం,
గిఫ్ట్ ఆర్టికల్స్,
మ్యూజికల్స్ ఐటమ్స్,
ప్రభు రాత్రి సామగ్రి,
సి.డిస్, డి.వి.డిస్
మొ॥ లభించును
లతా హాస్పటల్ ప్రక్కన, హెవెన్ రోడ్,
పాతగాజువాక, విశాఖ-26
Cell : 9542786220, 8978943534

గత కాలమంతా క్షేమముగా ఉంచిన దేవునికి స్తోత్రములు చెల్లించుచూ - కృతజ్ఞులై జీవించండి.

చిల్డ్రన్ స్పెషల్ క్రిస్మస్

హాయ్ పిల్లలు

హాయ్! పిల్లలు బాగున్నారు కదూ! అయితే అడ్వాన్సుగా మీకు నా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మరి మీరు నాకు చేప్తారా? ఎలా చెప్పగలము? అనే కదూ మీ డౌట్! ఇలా చెప్పవచ్చు-ఫోన్ ద్వారా, మెసేజ్ ద్వారా, ఉత్తరము ద్వారా, ఈ-మెయిల్ ద్వారా, ఇంకా మీకు వీలైతే నాతో కలిసి గ్రీటింగ్స్ చెప్పొచ్చు. ట్రై చేస్తారా మరి... ఓకె. మీలో ఎవరు ముందు విష్ చేస్తారో వాళ్ళకి మంచి గిఫ్ట్ ఇస్తాను.

సరే పిల్లలు, ఇంతకీ క్రిస్మస్ ఎంత వరకు వచ్చింది. ఇవాళ వరకు వచ్చిందంటారా? వాట్ ఎ జోక్!

పిల్లలు గత సంవత్సరం వరకు క్రిస్మస్ ఎలా జరుపుకున్నారు? అంటే ఓ ఓ చాలా బాగా జరుపుకున్నాము అనే గా మీ సమాధానం.

శ్యామ్, జోయ్‌సన్ ల క్రిస్మస్ ప్లానింగ్ చూద్దామా! సరే పిల్లలు ఈ క్రిస్మస్ ప్లానింగ్ ఏంటి?

జోయ్‌సన్ : ఒరేయ్ మామ ఈ క్రిస్మస్ ప్లానింగ్ ఏమిటి శ్యామ్ ?

శ్యామ్: ఏముంది రా! మామూలే. కొత్త బట్టలు, వాచీ, కళ్ళజోడు, ఇంకా బోలెడన్ని పిండివంటలు ఇదే కదరా.

జో : అది ఎప్పుడు ఉండేదే కదరా! ఇంకేమి లేదా

శ్యా : ఇంకా అంటే ఆరోజు చర్చికి వెళ్తాము సండేస్కూల్ గేమ్స్‌లో గెలిస్తే గిఫ్ట్‌లు ఇస్తారు

జో : ఇది అందరికి తెలుసు కదరా!

శ్యా : సరే గాని నా సంగతి అలా ఉంచి, నీ సంగతి ఏంటి చెప్పు.

జో : అది అలా అడిగావు బాగుంది. నేను “రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి” పత్రికలో స్పెషల్ క్రిస్మస్ గురించి చదివాను మామ.

శ్యా : చదివావులే! చదవలేదని ఎవరన్నారు. అదేదో త్వరగా చెప్పు. టెన్షన్ పెట్టకు.

జో : తర్వాత చెప్తానులేరా ?

శ్యా : ఒరేయ్! ఎప్పుడో కాదు - ఇప్పుడే చెప్తావా చెప్పవా?

జో : సరేరా నీ కోరిక మేరకు ఇప్పుడే చెప్తాను, సరిగ్గా విను- అది ఏమిటంటే ఎప్పుడూ రొటీన్ కాకుండా ఈసారి నేను, మా చెల్లి జోయసి కలిసి కొంతమందికి కేకులు, క్రొత్త నిబంధన గ్రంధం బైబిళ్ళు, సువార్త పత్రికలు, ఇంకా వీలైతే చిన్న గిఫ్ట్ వంటివి ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నాను రా మామ.

శ్యా : ఒరేయ్! ఇంత మంచి ఆలోచన నీకెలా వచ్చిందిరా?

జో : అది నాకొచ్చింది కాదురా, మా పెదనాన్న “రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి” లో హాయ్ పిల్లలకు వ్రాస్తూ నాకు చెప్పారు.

శ్యా : మరి నన్ను తీసుకెళ్తావా? ప్లీజ్

జో : నిన్నే కాదురా, నీ ఫ్రెండ్స్‌ని నా ఫ్రెండ్స్‌ని, నా చెల్లి ఫ్రెండ్స్‌ని కూడా తీసుకెళ్ళి క్రీస్తు పుట్టాడన్న సంగతిని వైరైటీగా చెబుదాము రా!.

పిల్లలు! చదివారుగా జోయసన్ & శ్యామ్ & జోయసి ప్లానింగ్. మరి మీరు కూడా వాళ్ళలాగే ప్లాన్ చేసి ఈ క్రిస్మస్ స్పెషల్ క్రిస్మస్ జరుపుకుంటారా మరి.. OK - ALL THE BEST.

మీ జీవన్న

‘వృక్షము’లా విస్తరిస్తున్న బేతేల్ పరిచర్య

> శక్తిచేతనైనను, బలముచేతనైనను కాక
> నా(దేవుని) ఆత్మచేతనే ఇది(ఇవి)
> జరుగునని(జరుగుచున్నవి)... - జెకర్యా 4:7.

బేతేల్ ప్రేయర్ మందిర్ ఇంత వరకు ఒక్కటిగానే ఉంది. దేవుని మహా కృప ద్వారా ఈ పరిచర్య దేవుడు విస్తరింపజేయ పూనుకున్నారు. అది గత నెల నుంచి ప్రతి బుధవారము పరిశుద్ధాత్మ దేవుడు ఏ ప్రాంతానికి వెళ్ళడానికి ప్రేరేపిస్తే ఆ ప్రాంతాలకు వెళ్ళడం. ఆ ప్రాంతములో తిరిగి దేవుని సువార్త ప్రకటించడం, సంఘములేని గ్రామాలైతే సంఘాన్ని స్థాపించడం అక్కడ నమ్మకమైన వారు లేదా ఆశక్తి గలవారు ఉంటే వారికి ఆ బాధ్యతలు అప్పగించి రావడం జరుగుతుంది. అందులో భాగముగానే

1. అనకాపల్లి దగ్గర **రేభాక** అనే గ్రామములో ఒక కుటుంబము వారు చర్చికి స్థలము ఇచ్చారు.

2. ఎస్.రాయవరం దగ్గర **వెంకటాపురం, లింగరాజుపాలెము** లలో కుంటిపడిన సేవను పురిగొలిపి సుమారు 15 మంది అన్యులతో బేతేల్ ప్రేయర్ మందిర్‌గా ప్రతిష్ఠించి అక్కడేయున్న సేవకురాలు శాంతిరత్నం మరియు సేవకుడు యేసురత్నం గార్లకు అప్పగించడమైనది.

3. పెందుర్తి దగ్గర **అగ్రహారము** లో నిస్సీ ప్రేయర్ టవర్‌ను ప్రతిష్ఠించాము.

4. ఆ ప్రక్కనే **పప్పలవానిపాలెము** లో ఒక సహోదరి చర్చికి స్థలం సమర్పించుకొంది. త్వరలో నిర్మాణము కొరకు ప్రార్ధించండి. ఆవె ఎప్పటినుంచీ ఆశిస్తున్న పేరును సేవకులు ప్రార్థిస్తూ రిలీజ్ చేశారు.

కోటీశ్వరుని ఇంటిలో క్రీస్తు కూడికలో సేవకులు

5. నర్సీపట్నం దగ్గర **బొడ్డిపల్లి**లో తబిత అనే ఒక సహోదరి గృహములో బేతేల్ ప్రేయర్ సెల్ ప్రతిష్ఠించి కొంత మంది నూతనమైన వారితో పాస్టర్ ప్రేమ్‌కుమార్ గార్కి అప్పగించడమైనది.

6. “**యలమంచిలి**” లో ఒక కోటీశ్వరుడు తను 50 ఏళ్ళుగా పూజిస్తున్న విగ్రహాలన్నిటిని తీసివేసి యేసుప్రభువును తన స్వంత రక్షకునిగా అంగీకరించి తన గృహములో బేతేల్ ప్రేయర్ మందిర్ వారి ప్రేయర్ సెల్ ప్రారంభించుటకు ప్రభువు కృప చూపించారు.

ఇవన్నియు మేము మా శక్తిని బట్టిగాని, బలమును బట్టి గాని కాక యేసుక్రీస్తు ప్రభువు వలన మాత్రమే చేయగలుగుతున్నాము. ఇంకా పలు సువార్త అందని ప్రాంతాల్లో సువార్తను ప్రకటించి సువార్త అందని ఊరు ఉండనేకూడదని, సంఘాలు లేని గ్రామాలు అసలుండనేకూడదనే నినాదముతో ముందుకు సాగాలన్నదే మా ధ్యేయం, లక్ష్యం. దయతో ప్రార్థించండి. సమస్త మహిమ, ఘనత, ప్రభావములు ఆయనకే చెల్లును గాక! ఆమెన్.

గమనిక: మీకు తెలిసిన సువార్త అందని గ్రామాలు గాని, సంఘాలు లేని ఊరులు గాని ఉంటే మాకు తెలపండి. వివరములకు : 9396235152.

తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును, నిష్కళంకమైన భక్తియేదనగా దిక్కులేని పిల్లలను, విధవరాండ్రను వారి ఇబ్బందులలో పరామర్శించుటయే... యాకోబు 1:27

JESUS COMFORT HOME

జె.సి హోమ్ వారి ఆహ్వానం

(అనాధ ఆశ్రమములోని పిల్లలు)

మా ప్రియమైన జె.సి హోమ్ స్పాన్సర్స్‌కు, అభిమానులకు ప్రభువు పేరట వందనములతో తెలియజేయునది.

క్రిస్మస్ ఆహ్వానం : క్రిస్మస్ సందర్భంగా పిల్లలకు నూతన వస్త్రాలు లేదా మీకు ప్రేరేపించినవి ఒక్కరికి లేదా కొందరికైనా ఇచ్చి వారిని ఆనందింపజేయువచ్చు

గమనిక : మీరందించే సహాయం ధన రూపేణా కాక వస్తు రూపాన మీరే స్వయంగా మీ చేతుల మీదుగా అందించవచ్చు.

నిత్యావసరములు : రైస్, ఆయిల్, పప్పులు, కూరగాయలు, చికెన్, స్నాక్స్ మొ॥

S. Nageswara Rao, AC/No: 3061 2852 471, S.B.I, B.H.P.V Branch, VSP.

అడ్రస్ : మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, ఎ.కె.సి కాలని, మల్కాపురం.
Malkapuram Police Station Backside, A.K.C.Colony, Malkapuram.
9396235152
9542786220

జె.సి.హోమ్‌కు స్వాగతసుమాంజలి !

మీ కుటుంబములో జరిగే పుట్టిన రోజు, పెళ్ళి రోజు లేదా ఏ శుభ సంధర్భములో నైనా పిల్లలకు టిఫిన్, ఫ్రూట్స్, స్నాక్స్ లేదా ఆ రోజు భోజనం అందించి వారిని ఆనందింప చేయుటకు స్వాగతసుమాంజలి.

బీదలకిచ్చువానికి లేమి కలుగదు. - సామె 28:27, బీదలను కటాక్షించు వాడు ధన్యుడు -సామె 14:21

ఎడిటో ‘రియల్’ సందడి మొదలైంది!...

పరిశుద్ధుడైన యేసుక్రీస్తు శుభప్రదమైన నామములో అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలతో వ్రాయునది ఏమనగా!

ప్రియ **RCF** పాఠకులారా! మీ ప్రాంతాలలో, సంఘాలలో సందడి మొదలైందా? మీరు క్రిస్మస్ విరోధి కాకపోతే అవుననే అంటారు. చాలా మంచిది. చర్చిలను, ఇండ్లను, ఆఫీసులను శుభ్రపరచుకొని డెకరేషన్లతో ముస్తాబు చేసుకోవడం, ఇంకా పిల్లలకు, పెద్దలకు వస్త్రాలు, వస్తువులు వంటివి సిద్ధపాటు ఆరంభమైంది కదా? చాలా మంచిది. కాని **ఫిలిప్పీ॥ 2:4 “మీలో ప్రతివాడును తన సొంత కార్యములను మాత్రమే కాక ఇతరుల కార్యములను కూడా చూడవలెను. క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి.”**

పై వాక్యము ప్రకారము మన సొంతకార్యము లను మాత్రమే కాక ఇతరుల కార్యములనగా.. క్రీస్తు పుట్టినరోజు సందర్భముగా, నశించి పోతున్న ఈ లోకములో ఉన్న అందరికొరకు ఆయన జన్మించాడన్న సంగతిని మీ వంతుగా కొందరికైనా తెలియజేస్తే వాక్యాన్ని నెరవేర్చిన వారవుతారు.

అదెలా :– నీ ఇంటి చుట్టు ప్రక్కల నున్న వారికి క్రిస్మస్ రోజు ఒక కేకు ముక్క, వీలైతే ఒక క్యాలండర్ గాని, గ్రీటింగ్ గాని, బైబిల్ లేదా సువార్త పత్రిక, ఇంకా వీలైతే ఒక చిన్న గిఫ్ట్ ఇచ్చినచో అవి వారి జీవితాల్లో ప్రశ్న వేస్తాయి. ఆలోచనలోకి వెళ్ళేటట్లు చేస్తాయి. నీవు వారికిస్తుంది గిఫ్ట్ కాదు వారిలో విత్తనాన్ని విత్తుతున్నావు కనుక ఒక విత్తనముగా భావించు. అది ఏదో ఒక రోజు మొలకెత్తి, చిగురించి, ఫలించి, నిన్ను పలకరిస్తుంది. అర్ధమైయ్యింది కదా. ఆ విత్తనము ఫలించిన రోజున నీవు, నీవే గాక, పరలోకములో దేవదూతలు సైతము తొంగి చూసి ఆనందించే వేళ అదే నిజమైన క్రిస్మస్. ఇంకా ఎందుకాలస్యం! అంతా బాగానే ఉంది కాని డబ్బులు లేవు. ఇదేగా మీ సమస్య. అయితే మీకొక చిట్కా. ఈ పేజీలోనే ప్రక్కనే ఉన్న ఎడిటర్ కఠినమైన సాక్ష్యములో ‘ఒక స్త్రీ ఆశ’ చదవండి. చాలు – ఆ ప్రకారం చేయండి “దేవుడు మీ ఆశ భంగం కానేరనివ్వడు”.

– ఆమెన్.

జీవన్

కఠినమైన ఎడిటర్ సాక్ష్యం

చర్చి నిర్మాణములో అనుభవాలు - అద్భుతాలు

గత సంచిక తరువాయి...

ఒక రోజు సాయంత్రం చర్చి వెనుక భాగములో గోడకు ప్లాస్టింగ్ చేస్తున్నారు. అయితే అక్కడే ఒక సహోదరి గేదెలు కట్టుకొని వాటికి పాలు తీసుకొంటున్నారు. పనికి ఆటంకము కల్గించి పెద్ద గొడవకు దారి తీసింది. నేను కూడా సేవకుడనన్న సంగతి మరచి పని ఆగిపోతుంది, సిమ్మెంటు వృధా అవుతుందని పెద్ద కేక వేసి నేను గొడవ చేసి ఆ గేదెలను తీయించి మరి పని జరిగించాము. అది పూర్తయ్యాక సన్‌సైడ్‌లు వేయుట నిమిత్తం కాంక్రీట్ కలిపి సిద్ధమవుచుండగా పెద్ద వర్షము పడడం ప్రారంభమయ్యింది వర్షములోనే ఎటూ తోచక అక్కడ ఉన్న వారందరము కలిసి ప్రార్థించడం ప్రారంభించాము. అయితే ఎంత కన్నీరు కార్చి ప్రార్థించుచున్నా వర్షము ఆగడం లేదు. నేను మోకరించి చేతులెత్తి ప్రార్థించడం మొదలుపెట్టాను. ప్రభువు నాతో మాట్లాడుతున్నారు, నీవు వెళ్ళి నీవు గొడవపడిన వ్యక్తికి క్షమాపణ చెప్పి పశ్చాత్తాపపడితే కార్యము జరుగుతుంది అని. కాని నాలో నేను ‘నేను క్షమాపణ అడగడం ఏమిటి? నేను తప్పు చేయలేదు కదా’ అని అనగా, ఆమె అన్యురాలు, నీవు సేవకుడవు , ఆమెకు నీకు తేడా లేదా? అని హెచ్చరించారు. ఆ విధముగా మూడు సార్లు మొండికేసాను. అంతలోనే నాలో పశ్చాత్తాపము మొదలై వెంటనే లేచి ఆ వర్షములోనే వాళ్ళ ఇంటికి వెళ్తే ఆమె లేదు. వెళ్ళాను అని వచ్చేస్తున్నాను. కాని ప్రభువు ఆమె తన తల్లి ఇంటిలో ఉందని చెప్పుచున్నారు. వెంటనే అక్కడికి వెళ్ళి అమ్మా నన్ను క్షమించు, నా ప్రభువు క్షమాపణ అడుగమన్నారు. కావునా దయతో క్షమించు అమ్మా అని పశ్చాత్తాపపడి వచ్చి మరళా ప్రభువు సన్నిధిలో ప్రార్థించగా ప్రభువు అద్భుతముగా వర్షాన్ని ఆపి పని పూర్తి కానిచ్చారు. దేవునికే మహిమ.

ఒక స్త్రీ ఆశ

ఆ రోజు సంఘముతో చర్చి నిర్మాణమునకు సహకరించదలచిన వారు సహాయమందించండి కాని అప్పు చేసి కాదు అని ప్రకటన చేశా. చర్చిలో ఒక స్త్రీ వారు కూలి పని చేసుకునేవారు. కాని ఆమెకు ఆశ నేను ఎలాగైనా ఆ మంచి పనికి సహాయమందించగలను కాని అప్పు చేయవద్దన్నారు. మరింకెలాగు అవుతుందని ఆలోచించి ఉపవాసముండి ప్రార్థించడం ప్రారంభించింది. ఆమె ఉపవాస ప్రార్థన ముగించక ముందే ఒక స్త్రీ ఆమె దగ్గరకు వచ్చి ప్రభువు నాకు చెప్పారు. నీకు ఇది ఇమ్మని అని చెప్పి అది ఇచ్చేసి ఆమె వెళ్ళిపోయింది. ఆమె ఇచ్చినది తెరచి చూస్తే, తీరా అది 3000 రూ॥లు. వెంటనే ఆమె ఎగిరి గంతులు వేసి ప్రభువును స్తుతించింది. ఆమెకు కావలసింది 2000 రూ॥లే కాని ప్రభువు ఆమె అవసరత కూడా గుర్తించి 3000 రూ॥లు ఇచ్చారు.

మీరు కూడా అడగండి ప్రభువు మీకును దయచేస్తాడు. “అడుగుడి మీకివ్వబడును” అయితే నిష్కపటముగా దేవునికిష్టమైనవై యుండవలెను.

మిగిలినది వచ్చే మాసం....

హుదూద్ మన బంధువు

ఎందుకో తెలుసా ?

1 వ పేజి తరువాయి...

ఇండ్లను పరిశీలనలో నుండగానే, అంతలోనే మరళా హుదూద్ 250 కిలోమీటర్ల శరవేగంతో మరింత గాలి దూసుకొచ్చి ఇంకా మిగిలిన వారి దగ్గరికి వెళ్ళి వారి ఇండ్లను నేలమట్టం చేసింది. కరెంటు స్థంభాలు సైతం ఆకులులాగా రాలిపోయాయి. పెద్ద పెద్ద కట్టడాలు సైతం నమిలేసిన చెరుకు పిప్పులాగా మారిపోయాయి. ఇక అందాల విశాఖ, ప్రత్యేక పర్యాటక స్థలముగా పేరు గాంచిన, ఆనంద సాగరతీరము- దుఃఖ సాగరముగా, పచ్చని చెట్లన్ని నేలకొరిగిపోయి విషాద పట్నముగా మిగిల్చింది.

పై సంగతి చదివిన ప్రియ చదువరి! గమనించావా? లోకము తీరి, ఇంత జరిగినా గాని ప్రాణ నష్టము అతి స్వల్పముగానే జరిగింది. ఇంతకంటే తక్కువ మోతాదులో అమెరికా దేశములో వచ్చిన తుఫానులో అనేకమంది జలసమాధి అయిపోయారు. కొందరి శవలన్నీ ఒకే చోట వేసి పెట్రోలు పోసి కాల్చాసిన దుస్థితి ఏర్పడింది. మరికొందరు శవాలైతే ఎంత వెదికినా దొరకని దౌర్భాగ్యపు స్థితి.

ప్రియ చదువరీ! **హుదూద్ - మన బంధువు** అనే టైటిల్ ఎందుకో అర్థమైందా? అమెరికాలో తుఫాను మనష్యులను శవాలుగా మార్చింది, కాని హుదూద్ – మన ప్రాణాలని తీయకుండా వదిలేసింది. నేటి దినాల్లో బంధువులు కూడా హాని చేస్తున్నారు; కాని హుదూద్ తుఫాను మనకు మంచి బంధువుగా మారి మనలను సజీవముగా ఉంచింది.

అయితే దీనికి ఒక బలమైన కారణముంది. అదేమనగా 2014 సం॥రాల క్రితమే పరిశద్ధముగా, కన్య మరియ గర్భమందు జన్మించి, 39 కొరడా దెబ్బలు, చేతులకు కాళ్ళకు మేకులతో, ముళ్ళ కిరీటముతో శరీరమంత మాంసపు ముద్దగా చేసి, సమాధి చేయబడి, మూడవ దినాన సమాధిని గెలిచి మృత్యుంజయుడై తిరిగి లేచిన లోకరక్షకుడు, సర్వమానవాళిని నిత్య నరకాగ్ని నుండి తప్పించి, నిత్య రాజ్యమునకు నడిపించుటకు ఈలోకమునకు వచ్చి మన పాపములను, మన శాపములను ఆయనే భరించి, మనలను నేటికి క్షేమముగా ఉండుటకు కారణభూతుడు ఆయనే “యేసుక్రీస్తు ప్రభువు” – “యేసుక్రీస్తు అందరికి ప్రభువు”.

ప్రియ చదువరీ! నేటికి నీవు క్షేమముగా ఉన్నావంటే కారణము తెలుసుకున్నావు కదా!. నేడైన యేసుక్రీస్తును నీ స్వంత రక్షకునిగా నీ హృదయములోనికి చేర్చుకో, నిత్య రాజ్యమునకు చేర్చబడుటకు హక్కును సంపాదించుకో!..

గమనిక : ఓ క్రైస్తవమా! ఈ ఆర్టికల్ ద్వారా నీవు కూడా మేల్కొలుపు పొందితే, దయచేసి ఇది అన్యులకిచ్చి, వారితో చదివించండి లేదా చదివి వినిపించండి. వీలైతే దీనిని సువార్త పత్రికగా చేసి అనేకులకు పంచండి.

ఇంకా నీకు ఎలాంటి సందేహాలున్నా :
9396235152 ను సంప్రదించు
పత్రికలు ముద్రించుటకు సలహా కొరకు
మమ్మును సంప్రదించగలరు.



క్రిస్మస్ & “న్యూఇయర్” స్పెషల్
మా ప్రత్యేకతలు : న్యూఇయర్ క్యాలెండర్స్, ప్రామిస్ కార్డ్స్, పాకెట్ క్యాలెండర్స్, వాల్ స్టిక్కర్స్
మీ సంఘ అడ్రస్సు, మీ ఫొటోలతో ప్రింట్ చేయబడును.
గమనిక : క్రిస్మస్ మరియు న్యూఇయర్ కు మీ సంఘాలకు అవసరమైన స్పెషల్ గిఫ్ట్ ఆర్టికల్స్ అతి తక్కువ ధరలనుండి లభించును.
అన్ని రకాల (భాషల) బైబిల్స్, సాహిత్యం, గిఫ్ట్ ఆర్టికల్స్, మ్యూజికల్స్ ఐటమ్స్, ప్రభు రాత్రి సామగ్రి, సి.డి'స్, డి.వి.డి'స్ మొ॥ లభించును
హెవెన్ వే బైబిల్ హౌస్, లతా హస్పటల్ ప్రక్కన, హెవెన్ రోడ్, పాతగాజువాక , విశాఖ-26 Cell : 9542786220, 8978943534

:: సద్వినియోగ పరచుకొండి ::

మీ సంఘము ద్వారా నిర్వహిస్తున్న
సభలు గాని, మరే ఇతర
కార్యక్రమాలైనా క్రైస్తవ సమాజానికి
సులువుగా తెలియజేయుటకు
RCF ను ఉపయోగించుకోవచ్చు.

ఈ హుదూద్ నుంచి యేసు నిన్ను రక్షించాడు; మరి వచ్చే హుదూద్(రాకడ) నుండి ఎవరు తప్పిస్తారు?

మనము 'బైబిలు'ను ఎందుకు ధ్యానించవలెను ?

1. ప్రభువు మనలను ఆశీర్వదించును - **ప్రకటన 1:3**
2. మన ప్రార్థనలకు జవాబు లభించును - **యోహాను 15:7**
3. బైబిలు ధ్యానము మనము పాపము చేయకుండా తప్పించును - **కీర్తనలు 119:11**
   తీర్పు దినమునకు మనలను సిద్ధపరచును - **యోహాను 12:48**
4. లేఖనములను పరిశోధించుడని ఆజ్ఞ ఇచ్చిన ప్రభువునకు విధేయులమగుటకు **-యోహాను5:39**
5. మనము నిత్యజీవము పొందుటకు బైబిలు ధ్యానము సహాయపడును **- యోహాను 5:39**
6. మన బోధకులు మరియు పెద్దల కంటె మనము ఎక్కువ జ్ఞానము గలవారమగుదుము **- కీర్తనలు 119:98-100**
7. బైబిలు ధ్యానము ద్వారా మనము ఆత్మీయ పోషణ పొంది ఆధ్యాత్మికముగా ఎదుగుదుము **-1 పేతురు 2:1-3; అపో.కార్య॥ 17:11**
8. తప్పుడు సిద్ధాంతములను గుర్తించి, వాటికి మనము దూరముగా ఉండునట్లు చేయును **-2 తిమోతి 2:15; 2 పేతురు 1:19 - 2:1**
9. బైబిలు ధ్యానము ద్వారా మన జీవితము ఫలవంతమగును. మనము చేయునదంతయు సఫలమగును **- కీర్తనలు 1:1-3**
10. మనము పవిత్ర పరచబడుదుము **- యోహాను 15:3; ఎఫె॥ 5:26**, మందలింపబడుదుము **-1 కొరింథి॥ 10:11**; పరిశుద్ధపరచబడుదుము **- యోహాను 17:17**
11. దేవుని వాక్యము మనకు ఆరోగ్యకరమైన ఉపదేశమునిచ్చును. మనలను ఖండించును. మన తప్పులు దిద్దును. నీతియందు శిక్షణ చేయును. మనలను సంపూర్ణులనుగా చేయును. ప్రతి సత్కార్యమునకు సన్నద్ధులనుగా చేయును **- 2 తిమోతి 3:16,17**
12. మనము పాపముతోను, దుష్టునితోను చేయు పోరాటములో బైబిలు **ఆత్మ** ఖడ్గమైయున్నది **-ఎఫె॥ 6:17**. పోరాటములో ఈ ఖడ్గమును ఉపయోగించవలసిన సరియైన విధానమును బైబిలు ధ్యానము మనకు నేర్పించును.

మనము బైబిలు ధ్యానించుటకు ఇంకా అనేక కారణములున్నవి.

ప్రియ చదువరీ! దేవుడనుగ్రహించు అనేక ఆశీర్వాదములు పొందుటకును, ఆయనచేత అంగీకరింపబడుటకును నీవు బైబిలును అనుదినము తప్పనిసరిగా ధ్యానింపవలెను. బైబిలును ఏదో ఒక అపరిచితమైన పుస్తకముగా పరిగణింపవద్దు. ఆలస్యం అమృతం విషం అన్నట్లుగా ఆలస్యం చేసి అద్భుతాలు కోల్పోక వీలైతే ఈ క్షణమునుంచే బైబిల్‌ను చదవడం ప్రారంభించు. ఈ దినము నుండే బైబిలు ధ్యానము ప్రారంభించుము (హోషేయ 8:12)

కీర్తనలు 1:2,3 ప్రకారము "యెహోవా ధర్మశాస్త్రము నందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు... అతడు చేయునదంతయు సఫలమగును"

కా
వ
లె
ను

"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి"
పత్రిక ఆఫీస్‌లో పనిచేయుటకు
పార్ట్‌టైమ్ & ఫుల్ టైమ్ వర్క్
చేయుటకు ట్రైనీస్ కావలెను
ఆశక్తి గలవారు సంప్రదించండి.
9396235152



లిటిల్ నాలెడ్జ్

ఫర్ కిడ్స్

ఆదికాండము

గత సంచిక జవాబులు :-

1. కయీను, హేబెలు తండ్రి ఆదాము. (4:1)
2. కయీను భూమిని సేద్యపరచువాడు. (4:2)
3. హేబెలు గొఱ్ఱెల కాపరి. (4:2)
4. పొలము పంటలో కొంతభాగము. (4:3)
5. తన మందలో తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్వినవాటిని కొన్ని తెచ్చెను. (4:4)
6. దేవుడు హేబెలు అర్పణను అంగీకరించెను. (4:4)
7. తన తమ్ముడైన హేబెలుమీద పడి అతని చంపెను. (4:8)
8. నీవు భూమిమీద దిగులుపడుచు దేశదిమ్మరివై యుందువనెను. (4:12)
9. ఏదేను తూర్పు దిక్కున నున్న నోదు దేశములో కాపురముండెను. (4:16)
10. కయీను కుమారుడు హానోకు. (4:17)

మత్తయి

1 వ అధ్యా॥ : 18-25 వచనములు

1. యేసు తల్లి పేరు ఏమిటి ?
2. యేసు తల్లికెవరితో ప్రధానం చేయబడింది?
3. ఆమె దేనివలన గర్భవతిగా ఉండెను?
4. ఇమ్మానుయేలు అనే పేరుకు అర్థమేమిటి?
5. యేసు అంటే అర్థమేమిటి?
6. కుమారునికి ఏమని పేరు పెట్టమన్నారు?
7. ప్రభువు దూత అతనికి ప్రత్యక్షమై ఏమి చెప్పెను?
8. 21వ వచనం ప్రకారం కుమారుని భూమి మీదకు ఎందుకు పంపించారు?
9. అతడు ఆ కుమారునికేమని పేరు పెట్టెను?
10. 18వ వచనములో ఎవరి జననవిధము గురించి ఉంది?

గమనిక :
తల్లిదండ్రులారా! మీ పిల్లలకు జ్ఞానమును వృద్ధి చేయండి.

ప్రతి నెల ఒక్కో అపోస్తులుల చరిత్ర! చదివి ఆనందించండి

యోహాను

పరిశుద్ధ . జెబదయి కుమారుడైన యెహాను

గత సంచిక తరువాయి...

టెర్టూలియన్ రచనల ద్వారా

యోహాను రోమాలో పేతురుతో పరిచర్య చేస్తున్నప్పుడు అక్కడున్న పాలకులు యోహానును శ్రమలపాలు చేయాలని నిశ్చయించుకొని "మరుగుతున్న నూనెలో" పడవేశారు. కాని అద్భుతముగా యోహాను రక్షించబడ్డాడు. ఇటువంటి శ్రమలను గూర్చి అనేక విషయాలు వున్నాయి. ఆ తరువాత పత్రికలను కూడా రచించాడు.

యెసూబియస్ యోహాను రచనలు గూర్చి వ్రాసాడు. యోహాను యేసు ప్రభువు శిష్యులలో ఒకడు. యోహాను, అంద్రెయ ఇతర అపోస్తలులు బిషప్పులు, ఒకచోట కూడుకొని 'మనమందరము మూడు దినములు ఉపవాస ప్రార్థన చేద్దాము. అప్పుడు మనలో మొదటిగా ఎవరికి ఆత్మప్రేరణ వస్తుందో ఆ ప్రేరణ ప్రకారము చేద్దాము' అని అనుకొని ప్రార్థించారు. మూడు దినముల తరువాత రాత్రి సమయములో అపోస్తులుడైన అంద్రెయకు దైవవాక్కు ప్రత్యక్షమై "యోహాను పరిచర్యలో జరిగిన సంగతులను వివరముగా వ్రాయవలెను. ఆ రాతలు మనమందరము నిర్థారించి బోధించాలని" చెప్పాడు. **అప్పుడు బైబిలులోని నాల్గవ సువార్త అయిన యోహాను సువార్తను యోహానే వ్రాసాడు.**

యెసూబియసు తన పుస్తకములోని **28వ అధ్యాయములో** సెరెంథను **అను ఒక** మతభ్రష్టుని **గూర్చి** వ్రాసాడు. **యోహాను ఇతనిని సత్యవిరోధి అన్నాడు. రచయిత జెరోము గూడా యోహానును గూర్చి ఇలా** వ్రాసాడు.

యోహాను ప్రభువుకు ప్రియమైన శిష్యుడు. ఈయన జెబెదయి కుమారుడు. యాకోబు సోదరుడు. హేరోదు ఈ యాకోబుకు శిరచ్ఛేద మరణము విధించాడు. **ఆ కాలములో క్రీస్తు విరోధులు అనేకులున్నారు. వీరిని ఎబియోనెములనేవారు. వీరు కొరింథసు లాంటి మత వ్యతిరేకులు.** అటువంటి వారిని మార్చటానికి మత్తయి, మార్కు, లూకా వారి సువార్తలను వ్రాసారు. వీటన్నింటిని యోహాను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకొని, యోహాను కూడా తన సువార్తను, పరిచర్య విషయాలు జీవిత విశేషాలు, చెర కాలంలోని విశేషాలు, శిరచ్ఛేదన సంఘటనా విశేషములు, ప్రజలందరికి కనులకు కట్టినట్లుగా వ్రాసాడు. ఇతర సువార్తల విధానములోనే యోహాను సువార్తను వ్రాసాడు. ఆ తరువాత పత్రికలను కూడా వ్రాసాడు.

నీరో చక్రవర్తి తరువాత వచ్చిన డొమిషియను చక్రవర్తి కూడా సుమారు 14 సంవత్సరములు హింసాకాండ కొనసాగించాడు. ఈ శ్రమకాలంలో యోహానును పత్మసు ద్వీపమునకు బందీగా పంపించాడు. పత్మసు నుండి **యోహాను ట్రాజాను చక్రవర్తి నెర్వా పెర్సినాక్సు కాలంలో యుపెసన్‌కు వచ్చాడు.** తరువాత ఆసియా అందంతట సేవ చేస్తూ అనేక దేవాలయములను కట్టించాడు. సంఘములను ఏర్పరచాడు. అప్పటికి బహు వృద్ధుడయ్యాడు. **పునరుత్థానము తరువాత 68 సంవత్సరాల తరువాత వచ్చాడు.** ఆ పట్టణములో సమాధి చేయబడ్డాడు.

జెరోము వ్రాతల ప్రకారము వృద్ధుడైన యోహానును ఆయన శిష్యులు చేతులపై ఎత్తుకొని పరిచర్య నిమిత్తము దేవాలయమునకు తెచ్చెడివారు. ఆ కూడికలలో యోహాను ఎక్కువగా బోధించిన అంశము **"చిన్నపిల్లలారా మీరు ఒకరినొకరు ప్రేమించుడి"** అని అందుకు కొందరు 'అయ్యా మీరు ఈ విషయమును ఎక్కువగా ప్రభోదించటానికి కారణము' ఏమని అని అడిగారు. **అందుకు వారితో యోహాను "ఇది దేవుని ఆజ్ఞ" అని చెప్పాడు.**

ఈస్ట్‌వుడ్ అనే యోహాను అనుచరుడు పద్య కావ్య రూపములో ఇలా వ్రాసాడు.

స్నేహితులారా ఏమి చెప్పుదును - క్రీస్తు వెళ్ళెను, తన రాజ్యమునకు తిరిగి వెళ్ళెను -
ఇది యూపెసస్ - ఇది నిజము నాకు తెలుసు - నేను నా ఆలోచనలలో -
నా దేవుని ముట్టుకొనుచున్నాను - మరియు - నా దేవాలయములో నన్ను ఎత్తిపట్టుకో -
దేవా మరొక్కసారి ఎత్తిపట్టుకో - అచట రక్షకుని గూర్చి ప్రేమను గూర్చి చెప్పనిమ్ము - మధురమైన
నా దేవుని నామము గూర్చి - ఆయన నా సమీపములో నున్నాడు - నా తలను ఒక్కసారి పైకి
ఎత్తుడి - ఆహా! అది మహా సముద్రమా - అది సణుగుతున్నదా ! ఏడ్చుతున్నదా ఓహ్ !
నా చిన్న బిడ్డలారా దేవుడు లోకమునెంతో ప్రేమించెను, ఆయన తన కుమారుని మనకిచ్చెను, గనుక మీరు ఒకరినొకరు ప్రేమించుడి, మనుష్యులను ప్రేమించుడి, దేవుని ప్రేమించుడి... ఆమెన్" అని వ్రాసాడు.

ఆయన వెంట ఎల్లప్పుడూ చివరవరకు ఆయన శిష్యులైన "పోలికార్ఫ్, పాపియాస్" ఉండేవారు.

యోహాను సమాధి దర్శనము

యూపెసస్‌లో యోహాను సమాధి వుంది. అనేకమంది యాత్రికులు దానిని దర్శించారు. వారి రచనలు వాంగ్మూలమును బట్టి ఆయన సమాధిని గూర్చి చెప్పవచ్చును.

యోహాను శిష్యులు ఆయన సమాధిపై ఒక దేవాలయమును కట్టారు. ఇది క్రమేపి ప్రార్థనా కేంద్రముగా మారింది. యాత్రికులకు ఒక పుణ్యక్షేత్రంగా మారింది. 6వ శతాబ్ధంలో "సినియస్ చక్రవర్తి ఆయన సతీమణి థియోదోరా" ఆ దేవాలయంపై కొన్ని స్మారక చిహ్నాలను కట్టించారు.

130 అడుగుల పొడవున్న సిలువ ఆకారములో కట్టడమును నిర్మించారు. అంతర్భాగములో గుండ్రని విశాలమైన ఆవరణములను నిర్మించారు. ఆ దేవాలయ మధ్య ఆవరణమును ఒక పెద్ద గోపురముతో మూసారు. మిగిలిన ఆవరణములను చిన్న గోపురములతో మూసారు. మధ్యభాగ ఆవరణపు గోపురము 4 స్థంభములపై కట్టబడింది. ఈ పెద్ద గోపురమును ఆనుకొని ఒక గది, దానిలో యోహాను సమాధి ఉంది. ఆ సమాధి గది నుండి వెలువడే ధూళి అనేకులను స్వస్థపరచేదని అందువల్ల అనేకులు ఆ సమాధిని దర్శించేవారనే నానుడి ఆ దినాలలో ఉండేది.

ఆ దేవాలయ నేల భాగము మొజాయిక్ చేయబడింది. దేవాలయ మూల స్థంభం మీద చక్రవర్తి అతని భార్య చిహ్నాలు చెక్కబడ్డాయి. **సెప్టెంబరు 26వ తేది ఆయన వర్థంతి దినముగా ప్రకటించబడింది. ఆ దినమున బహుజనులు గుంపులు గుంపులుగా కూడి, ఆ దేవాలయములో మిరుమిట్లు గొలుపు కాంతులలో వేడుకను చేసెడివారు.** ఆ ప్రాంతములో 2వ శతాబ్ధపు నాణెములు లభ్యమైన తర్వాత ఆ దేవాలయపు గొప్పతనము చాటబడింది. నేటివరకు జరిపిన పరిశోధనలలో ఈ దేవాలయము ప్రాముఖ్యమయిందనే చెప్పుతున్నారు.

ఈ పత్రిక అందని వారు, కావలసిన వారు మీ అడ్రస్‌ను
ఈ నెంబరుకు యస్.యం.యస్ చేయండి అలాగే ఈ పత్రికను
రెన్యువల్ చేయించుకోగలరు.9396235152

బైబిల్‌ను నీవు చదవగలిగితే - బైబిల్ నిన్ను, నీ భవిష్యత్తును కూడా చదవడమే కాక స్థిరపరుస్తుంది.

'యూ'త్ ఫైర్ YOUTH FIRE

ఉద్యోగము చేస్తే చచ్చిపోతావ్

అని డాక్టర్ చెప్పారు, కానీ!...

ప్రభువైన యేసుక్రీస్తు శుభనామములో మొదటిసారిగా **RCF** పత్రిక ద్వారా మీతో ఈ విధంగా కలుసుకొనుటకు అవకాశం కల్పించిన దేవాదిదేవునికి నా స్తోత్రములు, ఎడిటర్ గార్కి నా శుభములు.

నా పేరు రాజు. గతమంతా భయంకరమైన దుర్భర జీవితాన్ని జీవిస్తూ ఉండకూడిన దర్వసనాల వలన బ్రతుకుపై ఆశలన్నీ నిరాశలైన తరుణములో నా యేసు నన్ను మార్చిన విధానాన్ని మీతో పంచుకొనుచున్నాను.

నేను 10వ తరగతి పాసవ్వలేదు. అలాంటి పరిస్థితుల్లో అందరూ నన్ను ఎగతాళి చేసేవారు. దానితో నేనెంతో బాధకు గురై ఏదైనా చేయాలని ఒక ఆశ కలిగియున్నాను. దానితో నేను హిందుస్థాన్ షిప్‌యార్డ్ కంపెనీలో వెల్డింగ్ నేర్చుకొనుటకు జాయిన్ అయ్యాను. అతి తక్కువ రోజుల్లోనే వెల్డింగ్ చేయడం నేర్చుకొని మొదలుపెట్టాను. ధనసంపాదన చూసిన నాలో విపరీతమైన గర్వము, అహంకారము ప్రవేశించి, ధనం చెడ్డ స్నేహితులతో సహవాసం ఏర్పడింది. సుమారు 50 మంది నా వెనుక కదిలేవారు. వారితో కలసి ఎక్కువగా ఆల్కహాల్ (మందు) త్రాగుతూ, తింటూ, విచ్చలవిడిగా పాపములో మునిగితేలాడేవాడను.

ఇలా జీవిస్తూ లోకములో పాపములో పొర్లాడే నేను ఎప్పుడో మట్టికలసిపోవలసింది, కాని ఇంకా బ్రతికే ఉన్నానంటే అదే నా జీవిత మలుపు. ఇక చదవండి, మీకే తెలుస్తుంది.

అది సరిగ్గా 2008వ సం॥ 2వ నెలలో నేను ఇతర దేశాలు వెళ్లి ఇంకా ఎక్కువ ధనం సంపాదించాలనే ఆశతో ప్రయత్నించగా, వెంటనే సెలక్ట్ అయ్యాను. దానితో ఇంకా నాలో గర్వము, అహంకారము మరింత పెరిగింది. ఎందుకంటే, నేను ఏదైనా చెయ్యగలను అనే అహంభావము. కారణము నాకు ఆ కంపెనీ వారు నిర్ణయించిన జీతము నెలకు రూ॥ 35 వేలు. ఈ ఆనందంతో నేను నా స్నేహితులతో కలసి విపరీతంగా త్రాగాను. కొన్ని రోజుల తరువాత ఆ కంపెనీ నుంచి నాకు ఒక లెటర్ వచ్చింది. మెడికల్ చెయ్యించుకోమని, వెంటనే నేను మెడికల్ చెయ్యించుకున్నాను. దానిలో నేనొక్కడినే ఫెయిల్ అయ్యాను. ఆ సంగతి విన్నాక నేనెందుకు ఫెయిల్ అయ్యానో నాకు అర్థం కాక నేనేమి తప్పు చేశాను?, నాకే ఎందుకు ఇలా జరిగింది? అని బాధతో కుమిలి కుమిలి ఏడ్చి ఇంకెందుకు ఈ జీవితం, చచ్చిపోతే మంచిది అనే నిర్ణయానికి వచ్చాను. అసలెందుకు ఇలా జరిగిందో తెలుసుకొనుటకు డాక్టర్‌ను సంప్రదించగా ఆయన నీవు వెల్డింగ్ చెయ్యకూడదు ఎందుకంటే నీ ఊపిరితిత్తులు కనబడలేనంతగా ఆ భాగమంతా పొగతో నిండియుంది. అందువలన నీవు వెల్డింగ్ మానెయ్యకపోతే చనిపోతావని అన్నారు.

అప్పుడు వెంటనే నేను ఇంటికి వచ్చి అమ్మ ఒడిలో పడుకొని అమ్మతో అమ్మా! నేను ఏది సాధించలేను ఎందుకంటే నేను చనిపోతానని డాక్టర్ చెప్పారు. అనగానే అమ్మ నీవు తల్లిదండ్రుల మాట కాని, దేవుని మాట కాని వినలేదు, కనుకనే అలా జరిగింది. ఇకనైనా నీవు దేవుని మాట వింటే తప్పక బ్రతుకుతావు, బాగుపడతావు అని నా తల్లి నన్ను ఓదార్చి వాక్యముతో బలపరిచింది.

ఆ మాటలు నన్ను ఆలోచింపజేసి నా చిన్న వయస్సులోనే నేను యేసుప్రభువుని తెల్సుకున్నాను, కాని ఎప్పుడూ చర్చికి వెళ్ళడం తెలియదు. లోకస్థులందరికి క్రైస్తవుడనని తెలుసు కాని నేను లోకస్తుడుగానే జీవించేవాడిని.

ప్రియ యౌవ్వనుడా! యౌవ్వనురాలా! నీవు కూడా నా లాగే ఉన్నావా?

2008 సం॥ 7వ నెల 16తేదీన నా జీవిత గమ్యమేమిటో నాకు తెలిసింది. ఆ రోజు నేను బాగా త్రాగియున్నాను, అదే రోజు మా దగ్గరలో ఉన్న ఒక చర్చిలో దేవుని వాక్యాన్ని చెప్పడానికి ఒక అక్క వచ్చింది. ఆ రోజు రాత్రి సరిగ్గా 11.30ని॥లు అయ్యింది. అయితే ఆ సమయములో ఆ అక్క నా దగ్గరకు వచ్చి తమ్ముడు నన్ను మా ఇంటికి దిగబెడతావా? అని అడిగింది. కాని అప్పటికే నేను బాగా త్రాగియున్నందున నేను రాను, దయచేసి నన్ను విడిచివెళ్ళుము అన్నాను. అయినా ఆ అక్క ఒప్పుకోలేదు. తప్పని పరిస్థితులలో అక్కని దిగబెట్టాను. అప్పుడు ఆ అక్క నాతో **యేసు నిన్ను** ప్రేమిస్తున్నాడని చెప్పింది. ఆ మాట వినగానే నాకు చాలా కోపమొచ్చింది, నాకు తెలియకుండానే నా గురించి ప్రార్థించమని చెప్పి నా తల వంచాను. కాని దేవుడు నాతో ఏమి మాట్లాడలేదు. అక్కా అందరితో మాట్లాడే దేవుడు నాతో ఎందుకు మాట్లాడుట లేదు అని ప్రశ్నించాను. దానితో అక్క దేవుడు నీతో ఎందుకు మాట్లాడాలి? దేవుని కొరకు నీవేమి చేశావు? అయినా నీవు త్రాగుబోతువి అన్నాది. అప్పుడు నాకు చాలా కోపమొచ్చి దేవుడు నీకే దేవుడా, నాకు కాదా అని అప్పుడే ఒక బలమైన నిర్ణయము తీసుకున్నాను.

నిర్ణయమేమిటో తెలుసుకోవాలని మీకు ఆశ ఉందా? అయితే చదవండి. 2008 సం॥ 7వ నెల 16వ తేది రాత్రి 12 గం॥లకు అక్కతో నా పట్ల దేవుని చిత్తమేమిటో నెలరోజుల్లో తెలుసుకుంటాను అని సవాలు విసిరి తిరిగి ఇంటికి చేరాను. ఇంటికి వచ్చాకా నాకు నిద్రపట్టలేదు. సరిగ్గా అర్థరాత్రి 12.30 ని॥లకు నా జీవితములో మొట్టమొదటి సారి ప్రార్థనంటే ఏమిటో తెలియని నేను ప్రభువా! నీవు నన్ను ప్రేమిస్తున్నట్లయితే, నా పట్ల నీ చిత్తమేమిటో తెలుసుకోవాలని ఆశ ఉంది అని ప్రార్థించడం మొదలుపెట్టాను. అయితే అలా ప్రార్థించగానే ఆ రాత్రి ఆకాశము నుండి ఒక పెద్ద చక్రములాగా వచ్చి నా తలమీద ఆగి, దానిచుట్టూ కొన్ని దేవదూతలు ఉండటం నేను చూడగలిగాను. ఆ రోజు నుండి నేను నా మోకాళ్ళు వంచి రోజుకి సుమారు 9 గం॥లు ప్రార్థించడం మొదలుపెట్టాను. ఆ తరువాత 7వ నెలలోనే మా చర్చికి ఒక లెటర్ వచ్చింది. అదేమిటంటే, విశాఖపట్టణం మున్సిపల్ స్టేడియంలో మీటింగ్స్‌లో (8వ నెల 14,15,16 తేదీలు) పాటలు పాడే యౌవ్వనులు కావాలని కోరారు. ఆ మీటింగ్స్‌లో పాటలు పాడుటకు నేను, మా అన్న, వదిన, నా స్నేహితులు వెళ్ళాము. ఆ మీటింగ్స్‌లో 'సైజు మాథ్యూ' అనే సేవకుడు బలమైన ఆత్మ కలిగిన వ్యక్తి. 3వ రోజు సభలో ఉదయం నుంచి నాతో పరిశుద్ధాత్మ దేవుడు మాట్లాడడం మొదలుపెట్టాడు. నాకు అర్థం కాక నా ప్రక్కనున్న నా స్నేహితునితో ఆ విషయాలు పంచుకున్నాను. ఆయనేమో నన్ను ఎగతాళి చేసారు. నాకు చాలా బాధ కలిగింది. అయితే, ఆ రోజు సాయంత్రం క్వయిర్‌లో నేను పాడుచున్నాను. ఆ సమయములో ఒక విచిత్రమైన సంఘటన చోటు చేసుకుంది. అదేమంటే! దైవజనుడు 'సైజు మాథ్యూ' వస్తున్నప్పుడు 'నాన్నా, నేను నిన్ను పిలువబోతున్నాను' అను ఒక స్వరం విన్నా, నాలో తెలియని భయం ఆవరించింది. మీటింగ్స్ క్రమములో రెండు రోజులు యూనిఫారమ్ మూడు రోజు సివిల్ డ్రెస్ ధరించాను.

ఆ రోజు నాకు చాలా ఇష్టమైన నలుపు షర్ట్ ధరించాను. నా స్నేహితులు కూడా నలుపు షర్ట్స్ వేసుకున్నారు. ఆ సేవకుడు స్టేజి మీదకు రాగానే ఎందుకో తెలియదు యౌవ్వనస్థుల కొరకు ప్రత్యేకంగా స్టేజిపైనున్న వారికొరకు ప్రార్థన చేయబోతున్నాను అని చెప్పి 150 మంది యౌవ్వనస్థుల కొరకు ప్రార్థన చేసారు. అప్పుడు మేమందరము క్రింద పడిపోయాము. దానితో అందరూ ఏడ్వడం మొదలుపెట్టారు. నేను మాత్రం ఆగని కన్నీటితో ఏడుస్తున్నాను, ఆ సేవకుడు ఇక్కడ నలుపు రంగు షర్ట్ వేసుకున్న ఒక యౌవ్వనస్థుడు ఉన్నాడు. ఆయనను దేవుడు పిలుస్తున్నాడు రా నాన్నా అనగానే నా స్నేహితుడు వెళ్ళాడు. నీవు కాదు ఇంకెవరో ఉన్నారని చెప్పగానే, వెంటనే నేను వెళ్ళాను. అప్పుడు దేవుని బలమైన అభిషేకముతో నింపి, ఆ రోజు దేవుడు మాట్లాడిన మాటలు నా జీవితాన్ని ప్రభావితం చేసి నన్ను పూర్తిగా మార్చివేసాయి. అప్పుడు నాకు గత నెల అక్కతో నేను చేసిన సవాలు గుర్తుకొచ్చింది. సరిగ్గా ఆ మాట ప్రకారమే దేవుడు నా పట్ల తన చిత్తాన్ని తెలియజేసాడు. ఆ రోజు మొదలుకొని ఈ రోజు వరకు **29 మహాసభలలో** దేవుని కొరకు బలమైన పాత్రగా అనేకులకు ఆశీర్వాదకరముగా వాడబడుటకు ప్రభువు కృప చూపించాడు. నేనెందుకు ఈ విషయం చెప్పుచున్నానంటే నా దేవుడు గొప్ప దేవుడు. అంతే గాక, నాతో కొంతమంది యౌవ్వనస్థులను కలిపి ఒక టీమ్‌గా ఏర్పడి ప్రార్థించడం దేవుని కొరకు పని చెయ్యడం మొదలుపెట్టి దానికి **'యూత్ రివైవల్ ఫైర్ మినిస్ట్రీస్'** అనే పేరును ప్రతిష్టించాము. ఇప్పుడు మేమంతా కలిసి అనేక ప్రాంతాల్లో బహు బలముగా సేవా పరిచర్యలో కొనసాగుచున్నాను. మాలాగే మీరు విసికి వేసారి పోయిన జీవితాలు కలిగియుంటే మమ్మును మార్చిన యేసయ్య మిమ్మును కూడా మార్చి మాకంటే బలముగా ఆయనకొరకు బలమైన సాధనాలుగా వాడుకోవడానికి ఆయన పిలుస్తున్నాడు. రా నేడే

యేసునొద్దకు – మార్చుకో నీ జీవితాన్ని – జీవించు యేసుకొరకు – ఫలించు పరిపూర్ణముగా.

ప్రియ పాఠకా! నీవు నాలా లేక ఇంకా ఘోరముగా ఉన్నా, నను క్షమించి, ఘోరపాపినైన నన్ను క్షమించిన యేసయ్య నిన్ను కూడా క్షమిస్తాడు. నన్ను సేవకునిగా వాడుకుంటున్న ఆయన నిన్నూ బలముగా వాడుకుంటాడు, నీకు మంచి భవిష్యత్తు నిస్తాడు. ఇంకా సందేహాలున్నాయా? అయితే ఇప్పుడే ఫోన్ చేయి...

మా చిరునామా :

'యూత్ రివైవల్ ఫైర్ మినిస్ట్రీస్'
బ్రదర్ రాజు,
డోర్.నెం. : 71-31-46/2,
అల్లూరి సీతారామ రాజు కోలనీ,
మల్కాపురం, విశాఖపట్నం.
సెల్ : 9666080241.

బైబిల్ బ్రెయిన్



పరిశుద్ధ గ్రంథములోని 10 అది పెద్ద పుస్తకములు

1. కీర్తనల గ్రంథము – **150** అధ్యాయములు, **2461** వచనములు, **43,743** మాటలు
2. యిర్మీయా – 52 **అధ్యాయములు**, 1364 **వచనములు**, 42,659 **మాటలు**
3. యెహెజ్కేలు – 48 " , 1273 " , 39,407 "
4. ఆదికాండము – 50 " , 1533 " , 38,267 "
5. యెషయా – 66 " , 1292 " , 37,044 "
6. సంఖ్యాకాండము – 36 " , 1288 " , 32,902 "
7. నిర్గమకాండము – 40 " , 1213 " , 32,602 "
8. ద్వితీయో – 34 " , 959 " , 28,461 "
9. 2 దినవృ గ్రంథము – 36 " , 822 " , 26,074 "
10. లూకా సువార్త – 24 " , 1151 " , 25,944 "

ఈ పత్రిక అభివృద్ధికై

ప్రార్థించండి- సహకరించండి

ఈ పత్రికను మీ బంధువులకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు పరిచయం చేయండి.

ఈ పత్రికకు మీరు చెల్లించే **200 రూ॥లు** చందాగా కాక **జె.సి.హోమ్ లో అనాథ పిల్లల పోషణార్థమై డొనేషన్‌గా చెల్లించండి.** అలాగే రెన్యువల్ చేయించుకోవలసిన వారు చేయించుకొండి. ఇతర దేశాలలో వారికి కూడా పంపించగలము. మీరు ఎవరికైతే పత్రిక అందించగోరుచున్నారో వారి అడ్రస్ అలాగే వారి ఈ-మెయిల్ అడ్రస్ ను మాకు తెలియజేయండి.

పాపములో పొర్లాడి పతనానికైనా పాతుకుపోవడానికి సిద్ధమవుతున్న యూత్ - నేడైనా పారిపో - పాపమునుంచి లేకపోతే కోల్పోతావు "పరలోకాన్ని"

బైబిల్‌లో 'సంఖ్య' కున్న ప్రత్యేకత

1. **ఒకటి –** ప్రధాన సంఖ్యయైన "ఒకటి" సంపూర్ణమైన ఏకత్వము యొక్క ప్రాధన్యతను సూచించుచున్నది. – నిర్గమ॥ 4:4–6; ద్వితీ॥ 6:4; ఎఫె॥ 4:4–6.

2. **రెండు –** ఈ సంఖ్య "సంరక్షణ"కు మరియు "సాక్ష్యము"నకు గుర్తు.
   A. సృష్టి ఆరంభమందు దేవుడు రెండు గొప్ప జ్యోతులను చేసెను. – ఆది॥ 1:16.
   B. ఇద్దరు దేవదూతలు సొదొమకు వెళ్ళిరి. – ఆది॥ 19:1.
   C. నిబంధన మందసము మీద రెండు కెరూబులు కలవు. – నిర్గమ॥ 25:22.
   D. పది ఆజ్ఞలు రెండు పలకలపై వ్రాయబడెను. – నిర్గమ॥ 31:18.
   E. నేర నిర్థారణ చేయుటకు ఇద్దరు సాక్షులుండవలెను. –ద్వితీ॥17:6; మత్తయి 26:60.
   F. కాదేషుయొద్ద ఇద్దరు వేగులవారు ఇచ్చిన మంచి సాక్ష్యము. – సంఖ్యా॥ 14:6.
   G. యెహోషువ యెరికో పట్టణమును వేగు చూచుటకు ఇద్దరు మనుష్యులను పంపెను. – యెహోషువ 2:1.
   H. ఒంటిగాడైయుండుటకంటె ఇద్దరు కూడియుండుట మేలు. – ప్రసంగి 4:9.
   I. ప్రభువైన యేసు తాను వెళ్ళబోవు ప్రతి ఊరికిని, ప్రతి చోటికిని తన శిష్యులను తనకంటె ముందు ఇద్దరిద్దరినిగా పంపెను. – లూకా 10:1.
   J. క్రీస్తు పునరుత్థాన సమయమందు ఇద్దరు దేవదూతలు హాజరైరి. – లూకా 24:4.
   K. క్రీస్తు ఆరోహణ సమయమందు ఇద్దరు దేవదూతలు హాజరైరి. – అపో.కా॥1:10.
   L. దేవుని యొక్క నిశ్చలమైన రెండు సంగతులు. – హెబ్రీ॥ 6:18.
   M. శ్రమలకాలమందు దేవుని ఇద్దరు సాక్షులు. – ప్రకటన 11:3.

3. **మూడు** – ఈ సంఖ్య "ఐక్యత", "పరిపూర్ణత" మరియు "సమస్త సృష్టి"ని గూర్చి వివరించుచున్నది.
   A. మానవజాతి ఐక్యతయొక్క పుట్టు పూర్వోత్తరములు నోవహుయొక్క **ముగ్గురు** కుమారుల ద్వారా నిరూపించబడెను. – ఆది.కా॥ 6:10.
   B. ఇశ్రాయేలీయులు యొర్ధాను నదిని దాటుటకు **మూడు** దినములు పట్టినది. – యెహోషువ 1:11,
   C. ఇశ్రాయేలీయులకు **మూడు** సంవత్సరాది పండుగలు. – నిర్గమ॥ 23:14,17.
   D. **మూడు** గుంపుల సైన్యము ద్వారా గిద్యోను గొప్ప విజయము సాధించెను. – న్యాయాధి॥ 7:22.
   E. ఎజ్రా కాలములో పునరుజ్జీవమునకు **మూడు** దినముల ఏర్పాట్లు. – ఎజ్రా 10:9.
   F. నెహెమ్యా కాలములో యెరూషలేము పట్టణ ప్రాకారము పునర్నిర్మించవలెనని నిశ్చయించుటలో **మూడు** దినములు ఇమిడియున్నవి. – నెహెమ్యా 2:11.
   G. రాజునొద్దకు వెళ్ళక మునుపు ఎస్తేరు యూదులందరితో కలిసి **మూడు** దినములు ఉపవాసముండెను. – ఎస్తేరు 4:16.
   H. యోనా గొప్ప మత్స్యము కడుపులో **మూడు** దినములు ఉండెను. – యోనా 1:17.
   I. ప్రభువైన క్రీస్తు **మూడు** దినములు భూగర్భములో ఉండెను. – యోహాను 2:19.
   J. ప్రభువైన క్రీస్తు భూసంబంధమైన సేవ **మూడు** సంవత్సరములు చేసెను. – లూకా 13:7.
   K. **త్రియేక** దేవుడు – తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ.
   L. ప్రత్యక్షపు గుడారము మరియు మందిర నిర్మాణము – లోపటి ఆవరణము, వెలుపటి ఆవరణము, అతిపరిశుద్ధ స్థలము.
   M. రాజుగా, యాజకునిగా మరియు ప్రవక్తగా ప్రభువైన క్రీస్తు నెరవేర్చిన కర్తవ్యములు.
   N. రక్షణలోగల **మూడు** ముఖ్య విషయములు – పాపములు ఒప్పుకొనుట, పాప విమోచన పొందుట, దేవుని మహిమపరచుట.

– వచ్చే సంచికలో మిగిలిన సంఖ్యలను చూడగలరు...

క్రిస్మస్ హెచ్చరిక :– రానున్న క్రిస్మస్ వేడుకలను లోకానుసారముగా కాక, ఆత్మీయముగాను, సువార్త అందించేవిగాను ముఖ్యముగా క్రీస్తు ఎందుకు పుట్టారో తెలియజేసేదిగా వుండాలి. పై విధముగా సేవకుడు, సంఘం అందరూ కలిసి క్రీస్తు అందరి హృదయాలలో జన్మించునట్లు చెయ్యాలి.

నా(దేవుని) మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థములు భుజించుడి - యెషయా 55:2

అల్ఫా ఓమెగా
కేటరింగ్ & కుకింగ్
అతి తక్కువ ధరకు కేటరింగ్ చేయబడును
ప్రొ॥. ఎఫ్రాయిమ్ సెల్: 9704569906
డో.నెం: 23-8 27, సింహగిరి కాలని,గాజువాక -26

క్రీస్తు (సువార్త) ప్రేమ

క్రియా రూపములో – రేభాక గ్రామములో

అనకాపల్లి, న్యూస్‌లింక్ :– అనకాపల్లి సమీప గ్రామము రేభాక అనే ప్రాంతములో సహోదరుడు జాన్‌సుందర్, మణి ల ద్వారా విశాఖపట్టణము బేతేల్ ప్రేయర్ మందిర్ నుంచి సుమారు 40 మంది సువార్త ప్రకటించు నిమిత్తము వెళ్ళారు. ఆ ప్రాంతమంతా ఇంటి ఇంటికి వెళ్ళి దేవుని సువార్త పత్రికలు పంచారు. అలాగే హుదూద్ తుఫాన్ బాధితులకు సంఘము సమకూర్చిన రైస్ మరియు కూరగాయలను వారికి అందించారు. దానితో ఆ ప్రాంత ప్రజలు ప్రభుత్వ సహాయం అందకపోయిన యేసుబాబు బిడ్డల సహాయం అందింది అని సంతోషము, యేసుబాబు ప్రేమ అంటే ఇలా ఉంటుందా! అని వాళ్ళు ఎంతో తృప్తిని వ్యక్తము చేసి ప్రభువును మహిమపరిచారు. అనంతరం సహోదరి మణి గారి కుటుంబము చక్కని విందును ఏర్పరచినారు. ఆపై వారి కుటుంబమంతా మనస్ఫూర్తిగా, అక్కడ కూడా సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరి చర్చికి స్థలమును మంజూరు చేశారు. ఆ స్థలములో సంఘమంతా చేరి ప్రార్థనలు చేసి ప్రభువును మహిమ పరిచారు. ప్రకటించిన సువార్త ఫలించునట్లు, ఆ స్థలములో మందిరము నిర్మించునట్లు దయతో మీ అనుదిన ప్రార్థనలో జ్ఞాపకము చేసుకోగలరని మనవి చేయుచున్నాము.

1 పేజి తరువాయి...

సువార్త లో

నూతన ఆత్మల పంట - వెంకటాపురంలో

క్రీస్తును అవసరాల కొరకు కాక నిత్యరాజ్యమునకు చేర్చబడు నిమిత్తము నమ్ముకోవాలని, నమ్ముకోకపోతే నరకం తప్పదని వారికి అర్థమయ్యే విధముగా, పల్లె భాషలో సువార్తను అందించారు. సువార్త ప్రకటించుటకు వెళ్లేముందు టీమ్‌తో, ఒకరు మంచముపై రోగి, ఇంకొకరు వివాహం కొరకు ఎదురుచూస్తున్న వ్యక్తి, మరొకరు బిడ్డలకొరకు ఎదురుచూస్తున్న వ్యక్తి ఎదురుపడతారు అని తెలిపి ప్రార్థించి పంపారు. దైవజనులు చెప్పిన విధముగానే వారు ఎదురుపడి ప్రార్థనలు చేయించుకున్నారు. దైవజనుని యొద్దకు వచ్చి వాక్యాన్ని విన్నారు.

సుమారు 15 మంది నూతనమైన వ్యక్తులు వచ్చి కూర్చొని వాక్యాన్ని విని ప్రభువును స్వంత రక్షకునిగా చేర్చుకొని సంతోషించారు. మల్కాపురం ఎ.కె.సి. కోలనీ, బేతేల్ ప్రేయర్ మందిర్ నుంచి సుమారు 30 మంది బయలుదేరగా, వారందరికి సేవకురాలు చక్కని ఆహారాన్ని సిద్ధపర్చినారు. దైవజనుని కుటుంబము కొరకు, పరిచర్య అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేసి వాళ్ళకి సువార్త మెళకువలు అందించి ఎంతో సంతోషముతో తిరిగి బయలుదేరారు. ఆ సువార్త ఫలించునట్లు ప్రార్థించండి. సమస్త మహిమ, ఘనత ఆయనకే(యేసుకే) కలుగును గాక. ఆమెన్.

ప్రార్థించండి :
దయతో ప్రార్థించండి! ఈ పత్రిక అభివృద్ధి కొరకు, అనేకులకు ఆశీర్వాదకరముగా నుండునట్లు ఆర్థిక సహాయము కొరకు, ఎడిటర్‌కు జ్ఞానాభివృద్ధి కొరకు మీ అనుదిన ప్రార్థనలో జ్ఞాపకం చేసుకొనండి.

సువార్త ప్రకటించాలనే ఆశ వుందా? అయితే కాల్ చెయ్యండి :
9966353664.

సువార్త అందని ప్రాంతాలు చెప్పండి!

మీకు తెలిసిన లేదా మీరున్న ప్రాంతములో ఇంత వరకు సువార్త ప్రకటించబడకపోయినా లేదా సువార్త ప్రకటించాల్సిన అవసరమున్నా మాకు తెలియజేయండి చాలు. మేము టీమ్‌తో వచ్చి సువార్త ప్రకటిస్తాము.

గమనిక :- పత్రికలు మేమే తెస్తాము. మీ అడ్రస్ ముద్రిస్తాము, భోజనాలు కూడా మేమే తెచ్చుకుంటాము. స్థలము చెప్పండి చాలు, అంతా మేమే చూసుకుంటాము.

వివరములకు :- 9440930833, 8499813383.

తక్కువ ధరలో సువార్త పత్రికలు

మీ సంఘ అడ్రసుతో ప్రింట్ చేసి ఇస్తాము. (మినిమం 5వేలు కాపీలు చేయించుకోవాలి). వంద పత్రికల నుంచి లభ్యం. మీ చర్చి లేదా పరిచర్య, స్టాంప్ వేసుకునే వెసులుబాటుతో...

గమనిక :- మీరు నిజముగా నశించిపోతున్న ఆత్మలపట్ల భారం కలిగి, సువార్త పత్రికలు కొనుక్కునే పరిస్థితి లేకపోతే మీకు పత్రికలు పూర్తిగా ఉచితము. (మోసపోకుడి దేవుడు వెక్కిరింపబడడు).

వివరములకు సంప్రదించండి :–
హెవెన్ వే బైబిల్ హౌస్ లేదా **జె.సి.హోమ్**

గమనిక :– మీ సంఘాలకు, అలాగే మీకు అవసరమైన చిన్న ఐటమ్స్ మొదలుకొని పెద్ద ఐటమ్స్ వరకు ఎన్నైనా అందించుటకు, 72 గం॥లు సంఘమంతా ఉపవాసముతో ప్రార్థించిన రివైవల్ యెరూషలేము ప్రేయర్ ఆయిల్ సిద్ధముగా ఉన్నవి. **వివరములకు : 9542786220**

లెక్కకు మించిన అద్భుతాలు యేసు చేసియున్నాడు. అంతకన్నా మించి నీవు చేస్తావన్నాడు! తెలుసా?

ఆల్‌నైట్ ప్రేయర్ లో అద్భుతాలు

ప్రతి నెలా ఆఖరి రోజు దైవాభిషేకముతో నింపబడిన స్వస్థత, ప్రవచన, వివేచన వరములు కలిగిన దైవజనులు దైవ వర్తమానముతో పాటు దేవుని అద్భుత కార్యాలను జరిగిస్తారు.

మీరు పాల్గొనదలిస్తే రండి కలిసి దేవుని మహిమను, అనుభవించి, దైవస్వస్థతలు పొందుదాం.

స్థలం :- బేతేల్ ప్రేయర్ మందిర్ చర్చ్

మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, A.K.C కాలనీ, చర్చిరోడ్,
మల్కాపురం, విశాఖపట్నం - 530 011.
సెల్ : 8977428826.

సువార్త ప్రకటించాలని ఆశ ఉందా? అయితే... రా!

సువార్త ప్రకటించాలని ఆశ ఉంది కాని నేను ఎలా ప్రకటించాలి? నేను ఎవరితో వెళ్ళాలి? నన్ను ఎవరు ప్రోత్సహించు వారు లేరే? అని కుమిలిపోతున్న నీకు శుభవార్త - రా!... నీ కోసము భారముతో కూడిన సువార్త, టీమ్ సిద్ధముగా ఉన్నది.

వివరములకు : 9396235152.

క్రిస్మస్ కూడికలలో సులువైన సౌండ్ సిస్టమ్

7 గం॥బ్యాకప్ వచ్చే మోగా సౌండ్ సిస్టమ్

సేవకులకు అందుబాటులో సువార్త సాధనం. ఒక సారి చార్జింగ్ పెడితే సునాయాసంగా 7గం॥లు వినియోగించుకోగలిగే విధంగా రూపొందించబడినదే ఈ మెగా సౌండ్ సిస్టమ్.

క్రిస్మస్ కూడికలకు ఒక బాక్సు పట్టుకెళ్తే చాలు.

దీని ప్రత్యేకతలు

- ఒక కార్డ్ లెస్ మైక్ సెట్ ఉచితం
- మెమొరి కార్డ్ ? పెన్ డ్రైవ్ ప్లేయర్
- లాప్ టాప్ ఇన్‌పుట్
- 2 వైర్ మైక్స్
- ఒకే సారి మూడు మైకులు వాడుకోవచ్చు
- యల్.ఈ.డి. ల్యాంప్ వాడుకోవచ్చు

సెల్: 9542786220,9290601084

జె.సి ప్రేయర్ టవర్

మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, రాజీవ్ కాలని, చర్చ్‌రోడ్, మల్కాపురం

అనారోగ్య సమస్యతో, అప్పుల సమస్యతో, కుటుంబ సమస్యలతో ఇంకా ఎవ్వరితో చెప్పుకోవాలో అర్థంకాని సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మీ ప్రతి సమస్య నుండి విడిపించబడుటకు నేడే సంప్రదించండి

సెల్ : 9396235152, 9542786220

త్వరలో "RCF WEBSITE" లాంచింగ్ మీకోసం

తద్వారా ప్రపంచదేశాల వారందరు RCF ను చదువుకునే వెసులుబాటు...

మీ యింటి వారు, బంధువులు, స్నేహితులు ఇంకెవరికైనా RCF ను అందించాలంటే వారి ఫేస్‌బుక్ / ఈమెయిల్ ఐడీని మాకు (rcf2011mnm@gmail.com) పంపించండి.

చిన్న పెద్ద క్రిస్మస్ వేడుకలకు చక్కని సౌండ్ సిస్టమ్ కొరకు

RAJ SOUNDS.

MIC & LIGHTING

బ్రదర్. డేవిడ్ రాజు
Cell : 9948855577
9618855577

Kanithi Road,Near Gowthami Hospital,
Gajuwaka, Visakhapatnam-530026

మీకు చదువు విషయంలో ఏ అర్హత లేకపోయిన 7 సం॥ల సేవా అనుభవం కలిగిఉంటే మాయొద్ద B.Th sp ని 12 సం॥ల సేవా అనుభవం కలిగినచో B.D. spని మీఇంటి వద్దనుండే చదువుకొని సర్టిఫికేట్ సంపాదించుకొనండి

ఉద్యోగస్తులకు సుభవార్త కరెస్పాండెన్స్ కోర్స్ ద్వారా మీరు మీ ఇంటి వద్దనుండే వాక్యములోనున్న నిరూపించబడి నిర్ధారణచేయబడిన సత్యములను నేర్చుకొనుటతోపాటుగా బైబిల్ డిగ్రీలను కూడ సంపాదించుకొనవచ్చును

అంతర్జాతీయ విలువలతోకూడిన యూనివర్సిటీ వారి ఆమోదపు సర్టిఫికేట్‌ను పొందుకొనగలరు

Our Specialization Courses	ప్రతీ కోర్స్‌లోను మా పరిశోధనలు	క్లాసస్ జరుగు పద్ధతులు
1. Bachelor of Theology	1. బైబిల్ లో సమస్యాత్మక విషయాలపై	1. కరెస్పాండెన్స్ కోర్స్ లు
2. Bachelor of Divinity	2. డినామినేషన్స్ సిద్ధాంతాలపై	2. కాలేజ్‌లో రెగ్యులర్ తరగతులు
3. Mastor of Divinity	3. తప్పుడు సిద్ధాంతాల ప్రమాదాలపై	3. వారమునకు ఒక్క రోజు తరగతులు
4. Mastor of Theology	4. నూతనముగా కనిపెట్టే మర్మాలపై	
5. Biblical Ph.D		

అన్ని కోర్స్‌లకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

వాక్యములోనున్న సత్యాల పరిశోధనలో రాజీపడని, రాజీలేని బోధలకొరకు ఆశక్తి గలవారు మా ఫోన్ నెంబర్లద్వారా మమ్ములను వెంటనే సంప్రదించండి

Dr.K.Raju
DIRECTOR

BIBLE DOCTRINES RESEARCH COLLEGE

Regd No: 106/2011
Affiliated by UNITED THEOLOGICAL RESEARCH UNIVERSITY, – Hyderabad,
UTRU has approved an accredited by International Christian Education Association - USA
Contact us:7794944197, 9505526710, New Karasa Main Road, Visakhapatnam, A.P. INDIA

ఆర్. సి. యఫ్. బెస్ట్‌విషస్

మీ కుటుంబికులకు
స్నేహితులకు
శ్రేయోభిలాషులకు
పుట్టిన రోజు
పెండ్లిరోజు
వార్షికోత్సవం
పదవీ విరమణ
విదేశీయానం
ఇంకా ఇతర
శుభాకాంక్షలను
ఆర్. సి. యఫ్. బెస్ట్ విషస్
ద్వారా తెలియజేయండి
వివరములకు
సెల్: 9396235152,
8519929111, 222

నీవు రక్షింపబడితే సరిపోతుందా? మరి నీ స్నేహితులు, బంధువులు, రక్తసంబంధువుల సంగతేంటి?
ఆలోచించావా? ఎప్పుడైనా? నేడైనా ప్రారంభించు వారికి సువార్త.

RNI -AP TEL/2013/48347

సేవలో రోషము లేకుంటే చేయలేము రక్షణ కార్యాలు

1వ పేజి తరువాయి...

ఈ మధ్య విశాఖపట్టణం లో ఒక ఇంటర్నేషనల్ స్పీకర్‌తో సభలు ఏర్పాటు చేశారు. ఆయన వాక్యాన్ని అందించుచుండగా ఆ వాక్యము లేదా ఆయన ఉపయోగించిన కొన్ని పదాలు అక్కడ కొందరికి నచ్చక వారు మొదట రోజు ఆటంకపరిచారు. కాని రెండవ రోజు స్త్రీల కూడికలో స్త్రీలను ఉజ్జీవపరుస్తూ వాక్యానందించారు. అదే రోజు సాయంత్రం కూడా ఆటంకపరి చారు. కాని మూడవ రోజు యూత్ మీటింగ్‌కి ఆయనను రానివ్వలేదు. అది ఆఖరి రోజు కనుక, అందరూ ఆయన వస్తారని ఎదురు చూస్తున్నారు కాని వారి ఆశలను అడియాసలు చేశారు. వారు ఎవరో తెలుసా? ఆ ప్రాంతానికి చెందిన సేవకులే నని, అంతేగాక ఆత్మీయ సభలను రాజకీయము చేసి దేవునికి మహిమ తేవలసింది పోయి, దేవుని కొరకు రోషము కలిగి నిలబడ వలసింది పోయి, అన్య జనాంగము ఎదుట తలదించు కొనేటట్లు ప్రవర్తించారని విశ్వాసులు, అలాగే కొందరు సేవకులు ఆ సభలో మాట్లాడుకోవడం విచారకరము.

నేటి దినాలను, నాటి దినాలతో పోలిస్తే - నాటి వారే బెస్ట్ - అంటుంది పరిశుద్ధ గ్రంథము

అపో.కార్య॥ 6:8-15 ప్రకారము స్తెఫను కృపతోను బలముతోను నిండినవాడై ప్రజల మధ్య మహాత్కార్యములను గొప్ప సూచక క్రియలను చేయుచుండెను. ...కొందరు వచ్చి స్తెఫనుతో తర్కించిరి గాని మాటలాడుటయందు అతడు అగపరచిన జ్ఞానమును అతనిని ప్రేరేపించిన ఆత్మను వారెదిరింపలేకపోయిరి. అప్పుడు వారు - వీడు మోషే మీదను దేవుని మీదను దూషణ వాక్యములు పలుకగా మేము వింటిమని చెప్పుటకు మనుష్యులను కుదుర్చుకొని, ప్రజలను పెద్దలను శాస్త్రులను రేపి అతనిమీదికి వచ్చి అతనిని పట్టుకొని మహాసభ యొద్దకు తీసికొనిపోయి అబద్ధపు సాక్షులను నిలువబెట్టిరి. సభలో కూర్చున్న వారందరు అతనివైపు తేరి చూడగా **అతని ముఖము దేవదూత ముఖము వలె వారికి కనబడెను.**

అపో.కార్య॥ 7:51-60

ముష్కరులారా, హృదయము లను చెవులను దేవుని వాక్యమునకు లోపరచనొల్లని వారలారా, మీ పితరుల వలె మీరును ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎదిరించుచున్నారు. ।

మీ పితరులు ప్రవక్తలలో ఎవనిని హింసింపక యుండిరి? ఆ నీతిమంతుని రాకనుగూర్చి ముందు తెలిసిన వారిని చంపిరి. అయినను మీరు ఇప్పుడు అప్పగించి హత్య చేసినవారైతిరి. ।

దేవదూతల ద్వారా నియమింపబడిన ధర్మశాస్త్రమును మీరు పొందితిరి గాని దానిని గైకొనలేదని చెప్పెను.

వారీ మాటలు విని కోపముతో మండిపడి అతనిని చూచి పండ్లుకొరికిరి. ।

అయితే అతడు పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై ఆకాశమువైపు తేరిచూచి, దేవుని మహిమను యేసు దేవుని కుడిపార్శ్వమందు నిలిచి యుండుటను చూచి ।

ఆకాశము తెరువబడుటయు, మనుష్యకుమారుడు దేవుని కుడిపార్శ్వమందు నిలిచియుండుటయు చూచు చున్నానని చెప్పెను. ।

అప్పుడు వారు పెద్ద కేకలువేసి చెవులు మూసికొని యేకముగా అతనిమీదపడి ।

పట్టణపు వెలుపలికి అతనిని వెళ్లగొట్టి, రాళ్లు రువ్వి చంపిరి. సాక్షులు సౌలు అను ఒక యజమానుని పాదములయొద్ద తమ వస్త్రములు పెట్టిరి. ।



ప్రభువును గూర్చి మొఱ్ఱపెట్టుచు - యేసు ప్రభువా, నా ఆత్మను చేర్చుకొనుమని స్తెఫను పలుకు చుండగా వారు అతనిని రాళ్లతో కొట్టిరి. ।

అతడు మోకాళ్లూని - ప్రభువా, వారిమీద ఈ పాపము మోపకుమని గొప్ప శబ్దముతో పలికెను; ఈ మాట పలికి నిద్రించెను. సౌలు అతని చావునకు సమ్మతించెను.

ప్రియ సేవకా! స్తెఫను ప్రభువు కొరకు ప్రాణాలను త్యాగం చేశాడు. మరి నీవు ఏమి త్యాగం చేస్తున్నావు. పిరికివారు దేవుని రాజ్యమునకు ప్రవేశించరని బోధిస్తున్న నీవు దేవుని రాజ్యములో ప్రవేశించగలవా? ప్రశ్నించుకో! స్తెఫను, ఏలియా లాంటి రోషము లేకుంటే నేటి దినాల్లో సేవ చేయలేవు, రక్షణ కార్యాలు అసలు చూడనేలేవు.

- ఎడిటర్

* * *

"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలీ'

మంత్లీ న్యూస్ పేపర్ సబ్‌స్క్రిప్షన్

"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలీ" అనే ఈ మంత్లీ న్యూస్ పేపర్ మీకు నచ్చితే! నచినవి-అందరికి చెప్పండి, నచ్చకపోతే నచ్చనిది-మాకే చెప్పండి. ఈ పత్రిక ప్రతి నెల పోస్టు ద్వారా పొందవచ్చు. అంతేకాకుండా ఎస్.ఎమ్.ఎస్, ఫోన్, ఈమెయిల్, ఫేస్‌బుక్ ద్వారా కూడా కోరవచ్చు.

ఎస్.ఎమ్.ఎస్ : 9396235152, **ఫోన్ :** 9542786220,
ఈమెయిల్ : rcf2011mnm@gmail.com,
ఫేస్‌బుక్ : nava jeevan kumar.
అతి త్వరలో **వెబ్‌సైట్** ద్వారా కూడా పొందవచ్చు.

కొందరిని కొరుక్కు తినే క్రిస్మస్ - క్వశ్చన్స్

1. క్రిస్మస్ అంటే ఏమిటి ?
2. క్రిస్మస్ జరుపుకోవచ్చా ?
3. క్రిస్మస్ రోజు కేక్ ఎందుకు కట్ చేస్తారు ?
4. కొందరు క్రిస్మస్‌ను ఎందుకు జరుపుకోరు ?
5. "X" మస్ అంటే ఏమిటి ? బైబిలులో ఎక్కడ ఉంది ?
6. క్రిస్మస్ గ్రీటింగ్ కార్డు ఎలా పుట్టింది ? దాని చరిత్ర ఏమిటి ?
7. క్రిస్మస్ స్టార్ ఎందుకు పెడతారు ? ఆ స్టార్ ప్రత్యేకత ఏమిటి ?
8. క్రిస్మస్ డిశంబరు '25'న ఎన్ని దేశాల వారు జరుపుకుంటారు ?
9. క్రిస్మస్ డిశంబరు '25'వ తారీఖునే జరుపుకోవాలా? అయితే ఎలా ?
10. క్రిస్మస్ ట్రీ ఎందుకు పెడతారు ? ఎప్పటి నుంచి ప్రారంభమయింది ?

ఇంకా ఇలాంటి మరిన్ని ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలంటే చదవండి!
మిస్సవ్వకుండి వచ్చే సంచికను...

శుభాకాంక్షలు అందించుటకు అవకాశం!

క్రిస్మస్ మరియు నూతన సంవత్సర
శుభ సందర్భాన దైవజనులకు, సంఘస్తులకు,
స్నేహితులకు, శ్రేయోభిలాషులకు
క్రిస్మస్ మరియు న్యూఇయర్ శుభాకాంక్షలు
RCF ద్వారా తెలియజేయుటకు
మీకోసం ఈ అవకాశం.

గమనిక : మీరు ఎవరికి శుభాకాంక్షలు తెల్పుచున్నారో వారి ఫోటో, మీ ఫోటో మరియు ఇతర వివరములు అందించండి. ఎందుకంటే, మీరు ఎవరికి శుభాకాంక్షలు తెల్పుచున్నారో వారికి కూడా ఈ పత్రికను ఉచితముగా మేమే పంపిస్తాము.

మరిన్ని వివరములకు :-
9396235152, 8519929111

క్రిస్మస్ & "న్యూ ఇయర్" స్పెషల్
మా ప్రత్యేకతలు : న్యూఇయర్ క్యాలెండర్స్, ప్రామిస్ కార్డ్స్, పాకెట్ క్యాలెండర్స్, వాల్ స్టిక్కర్స్
మీ సంఘ అడ్రస్సు, మీ ఫోటోలతో ప్రింట్ చేయబడును.
గమనిక : క్రిస్మస్ మరియు న్యూ ఇయర్ కు మీ సంఘాలకు అవసరమైన స్పెషల్ గిఫ్ట్ ఆర్టికల్స్ అతి తక్కువ ధరలనుండి లభించును.
అన్ని రకాల (భాషల) బైబిల్స్, సాహిత్యం, గిఫ్ట్ ఆర్టికల్స్, మ్యూజికల్స్ ఐటమ్స్, ప్రభు రాత్రి సామగ్రి, సి.డి'స్, డి.వి.డి'స్ మొ॥ లభించును
హెవెన్ వే బైబిల్ హౌస్, లతా హస్పటల్ ప్రక్కన, హెవెన్ రోడ్, పాతగాజువాక , విశాఖ-26 Cell: 9542786220, 8978943534

నిన్ను బహుతరములకు సంతోషకారణముగా చేసెదను
ఆయనతో సహవాసము చేసిన యెడల నీకు సమాధానము కలుగును.
నా కృప నీకు చాలును.
నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదించెదను నిశ్చయముగా నిన్ను విస్తరింపజేతును

REAL CHRISTIAN FAMILY

HEAD OFFICE :
# 8-11-23,
Beside Latha Hospital,
Old Gajuwaka,VSP-26.AP.
rcf2011mnm@gmail.com

BRANCH OFFICE :
PO.Box No:1130,
Malkapuram,
A.K.C.colony,
Visakhapatnam -11

క్రిస్మస్ పండుగ అంటూ ఆరాటపడే నీవు నిజమైన క్రిస్మస్ పండుగ అంటే ఏమిటో తెలుసుకొని అలా చేసుకొనుటకు ప్రయత్నించు.

Printed, Published, Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital , Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Ph : 9396235152. Printing : SRI NEW TEC PRINT NEEDS.